# జగ్జీవన్‌రామ్ సేవలను గుర్తుచేసుకోవాలి

- ఘనంగా నివాళులర్పించిన విప్ రామచంద్రూనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ రవీందర్‌రావు
- జిల్లా వ్యాప్తంగా జగ్జీవన్‌రామ్ వర్ధంతి



జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో విప్ రామచంద్రూనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నమస్తే నెట్‌వర్క్, ఏప్రిల్ 5 : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి శనివారం జిల్లా వ్యాప్తంగా జరిగింది. మహబూబాబాద్ పట్టణంలోని రైల్వేస్టేషన్ ఎదుట ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రామచంద్రూనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌తో కలిసి ఎమ్మెల్సీ రవీందర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలు, సేవలను గుర్తు చేసుకుంటూ వారి మార్గంలో నడవాలన్నారు. జగ్జీవన్ రామ్ బీహార్‌లోని ఓ కుగ్రామంలో జన్మించి దేశంలో అత్యున్నత పదవులు అలంకరించారని తెలిపారు. కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, సాంఘిక సంక్షేమ అధికారి నరసింహారావు పాల్గొన్నారు. తొర్రూరు పట్టణంలోని పాలకేంద్రం వద్ద బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి మాజీ జడ్పీటీసీ, బీఆర్‌ఎస్ నాయకుడు మంగళపల్లి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ తొర్రూరు టౌన్ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాసరావు, గుగులోత్ శంకర్, నాయకులు రావిశెట్టి ఎంకన్న, బత్తుల యాకయ్య, బందు రవి శంకర్ పాల్గొన్నారు. డోర్నకల్ ఎంపీపీఎస్‌లో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లూరి విద్యాసాగర్ పూల మాల వేసి నివాళులర్పించారు. తాళ్లూరి విద్యాసాగర్, వెంపటి సీతారాములు, వీరూనాయక్, వీరన్న, వెంకట్రావు, డానియేలు, రాజకుమార్ పాల్గొన్నారు. గార్ల మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. అంబటి వీరస్వామి, నాగ రాజు, మౌలానా పాల్గొన్నారు. నర్సింహులపేట మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో యాకయ్య, కేవీపీఎస్ నాయకుడు మందుల యాకుబ్ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇనుగుర్తిలో గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు దార్ల రామ్మూర్తి, బేతమల్ల చంద్రయ్య, జాటోత్ హరిచంద్, గుజ్జునూరి బాబురావు, గోపందాసు కృష్ణ, చిన్నాల కట్టయ్య, గండు నాగన్న, బూర రజినీకాంత్, పింగిలి శ్రీనివాస్, వల్లముల మురళీ పాల్గొన్నారు. దంతాలపల్లి మండల కేంద్రంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి భట్టునాయక్, బాలాజీ, రాము, సురేష్, సతీష్, రాములు, యాకన్న, లింగరెడ్డి, హరికృష్ణ, సురేష్, జానీ పాషా, నవీన్‌రెడ్డి, రాంరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల వెంకన్న ఆధ్వర్యంలో, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కొడి చింతల రాజు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గుట్టయ్య, వెంకటేశ్, ఈశ్వర్, సైదులు, ఉప్పలయ్య, ప్రకాశ్, ఐలయ్య, రాజేశ్, వివేక్, వేణు, రవి యాకన్న, తహసీల్దార్ సిబ్బంది అబ్దుల్ రెహమాన్, రాజు, శేఖర్, అనిల్ పాల్గొన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మండల వల్లందాసు రవి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఏల్పుకొండ ఏలియా, పోలేపాక నాగరాజు, సోమారపు మదర్, పందుల సంజీవ, జల్లంపల్లి శ్రీను, మిట్టగడుపుల జలంధర్, జల్లే జయరాజ్ పాల్గొన్నారు. పెద్దవంగరలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం జగ్జీవన్‌రామ్ జీవితాంతం పోరాడారని తెలిపారు. పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వీ రామచంద్రయ్య శర్మ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేతిరెడ్డి సోమ నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, పార్టీ నాయకులు శ్రీరాం సుధీర్ పాల్గొన్నారు.



తొర్రూరు: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్



పెద్దవంగర: జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## తండా అంతటా కరెంట్ షాక్!

- ఇళ్ల పైనుంచే విద్యుత్ వైర్లు
- పట్టించుకోని అధికారులు

నర్సింహులపేట, ఏప్రిల్ 5: వర్షం కురవగానే మండల కేంద్ర పరిధిలోని పిచ్చిరాంతండా అంతటా కరెంట్ షాక్ వస్తోంది. ఇళ్లకు కరెంట్ సరఫరా కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తండావాసులు భయందోళన చెందుతున్నారు. ఇళ్ల పైనుంచే కరెంట్ వైర్లు ఉండటంతోపాటు గోడలతోపాటు ఇట్లోని వస్తువులు ముట్టుకున్నా షాక్ కొడుతోంది. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత శాఖ అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇళ్ల పైనుంచి ఉన్న వైర్లను మరోచోటకు మార్చాలని చెప్పినా ఫలితం లేదంటున్నారు. వైర్లు మార్చేందుకు రెండేళ్ల క్రితం జీపీ నుంచి రూ.3లక్షలు డీడీలు చెల్లించేందుకు చెక్‌ను విద్యుత్ అధికారులు తిరస్కరించడంతో పనులు నిలిచారు. వర్షం వచ్చిన ప్రతిసారి ఇళ్లకు కరెంట్ సరఫరా అవుతోందని వాపోతున్నారు. విద్యుత్ లైట్లు ఆన్ ఆఫ్ చేయడం లేదని, విద్యుత్ శాఖాధికారులు స్పందించి తమ ప్రాణాలు పోక ముందే సమస్య పరిష్కరించాలని తండావాసులు కోరుతున్నారు.



ఇళ్లపైనే ఉన్న కరెంట్ వైర్లు చూపుతున్న తండా వాసులు

## బాలిక కిడ్నాప్ కలకలం

నర్సింహులపేట, ఏప్రిల్ 5 : మండలంలో ఏడేళ్ల బాలిక కిడ్నాప్ వ్యవహారం కలకలం రేపింది. స్థానికుల కథనం ప్రకారం.. తండాలో ఒకటో తరగతి చదివే బాలిక శనివారం ప్రాథమిక పాఠశాల నుంచి ఇంటికి వస్తుండగా టీవీఎస్ ఎక్స్‌ఎల్ వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఎత్తుకెళ్లారని.. అదే సమయంలో మిరప కాయలు ఏరుతున్న వారు గమనించి అరవడంతో అక్కడే వదిలి వెళ్లారని చెబుతున్నారు. మరికొందరు మాత్రం బాలికను తండా నుంచి సుమారు కిలోమీటర్ దూరం వరకు నర్సింహులపేట వైపు తీసుకెళ్లారని అక్కడ కుంటలో చేపలు పడుతూ ప్రజలు కనిపించడంతో బాలికను అక్కడ వదిలి వెళ్లారని, బాలికను ఇంటి వద్దకు తీసుకొచ్చారని చెబుతున్నారు. ఈ విషయమై డయల్ 100కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు తండాకు చేరుకొని బాలికతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు.

## ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

డోర్నకల్, ఏప్రిల్ 5: ఉరేసుకొని ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బంజర గ్రామంలో శనివారం జరిగింది. హెడ్ కానిస్టేబుల్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దొరపల్లి రవి(40) మద్యానికి బానిసై తరుచూ భార్య అంజలితో గొడవ పడేవాడు. శుక్రవారం సాయంత్రం కూడా భార్యతో మద్యం మత్తులో గొడవ పడ్డాడు. రాత్రి భార్య మరో గదిలో నిద్రించింది. ఈ సమయంలో క్షణికావేశంలో అతడు రేకుల షెడ్డు రాడ్డుకు ఉరేసుకున్నాడు. శనివారం కుటుంబ సభ్యులు అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుండగా పోలీసులకు సమాచారం తెలిసి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి పంచనామా చేశారు. మృతుడి అన్న వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు రెడ్యా పరామర్శ



పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా

డోర్నకల్, ఏప్రిల్ 5: మండలంలోని బొడ్రాయి తండాకు చెందిన మాజీ సర్పంచ్ తేజావత్ గమ్మిరాజు కాలుకు ఇటీవల ఫ్రాక్చర్ కావడంతో చికిత్సపొందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ శనివారం ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. అదే తండాకు చెందిన అజ్మీరా సుందర్ పాము కాటుకు గురి కాగా పరామర్శించారు. మాజీ ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి, తేజావత్ రాజు, భాస్కర్, బాసు పాల్గొన్నారు.

## హుస్సేన్ నాయక్‌కు కృతజ్ఞతలు



హుస్సేన్‌నాయక్‌కు మెమెంటో అందజేస్తున్న నాగమణి

గార్ల, ఏప్రిల్ 5: సీతంపేట గుమ్మడి మహేశ్ హత్య కేసులో రూ. 4,12,500 పరిహారం మంజూరు చేయించినందుకు కుటుంబ సభ్యులు శనివారం నేషనల్ ట్రైబల్ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మెమెంటో అందజేశారు. నాగమణి, గోదాల మోహన్‌రెడ్డి, గుమ్మడి వీరకుమారి పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న గ్రామస్తులు వైద్యులు

## అయోధ్యపురంలో వైద్య శిబిరం

గూడూరు, ఏప్రిల్ 5 మండలంలోని అయోధ్యపురంలో శనివారం గూడూరుకు చెందిన ప్రముఖ ప్రభుత్వ వైద్యుడు లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ లక్ష్మీనారాయణ చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. వైద్య శిబిరంలో 450 మందికి గుండె, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమున్న వారికి ఉచితంగా మందులు అందించారు. వైద్యులు త్రినాథ్, భరద్వాజ్, మౌన, కీర్తి సేవలు అందించారు.

## రావి ఆకుపై రాముడి చిత్రం



రావి ఆకుపై వేసిన రాముడి చిత్రం (ఇన్‌సెట్‌లో) విద్యార్థిని అమూల్య

ఇనుగుర్తి, ఏప్రిల్ 5 : శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో తొమ్మిదో తరగతి విద్యార్థిని కే అమూల్య రావి ఆకుపై శ్రీరాముడి ప్రతిరూపం గీసి భక్తిని చాటుకుంది. కుడిచేతిలో బాణం, ఎడమ చేతిలో విల్లు పట్టుకొని ఉన్నాడు. సుద్దముక్కపై జైశ్రీరాం అనే అక్షరాలు చెక్కింది. అమూల్యను ప్రిన్సిపాల్ జయశ్రీ, అధ్యాపకులు అభినందించారు.

## సామాజిక ప్రజాస్వామ్యం వైపు సాగాలి

గూడూరు, ఏప్రిల్ 5: సామాజిక ప్రజాస్వామ్యం దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని భాంసెఫ్ రాష్ట్ర ఇన్‌చార్జి నల్ల శ్రీధర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సరయూ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన క్యాడర్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలంతా భారత రాజ్యాంగంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. అంబేద్కర్, పూలే జయంతి, వర్ధంతులు నిర్వహిస్తూనే వారి ఆశయాలకు, ఆదర్శాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్య సురేష్‌నాయక్, కొండ పెద్దన్న బోడ లక్ష్మణ్, వీరన్న, రహీం, అహ్మద్, భిక్షపతి, వీరయ్య, లక్ష్మయ్య, గోపీనాథ్, వీరన్న, వివేకానంద, సత్యనారాయణ పాల్గొన్నారు.

## మిర్చిని వెంటనే కాంటాలు పెట్టాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 5 : వ్యవసాయ మార్కెట్‌కు రైతులు తీసుకువచ్చిన మిర్చికి వెంటనే కాంటాలు పెట్టాలని ప్రభుత్వ విప్ రామచంద్రూనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని మార్కెట్‌లో అకాల వర్షానికి తడిసిన మిర్చిని పరిశీలించారు. వారు మాట్లాడుతూ మార్కెట్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చూడాలని, రైతులకు ఆన్‌లైన్ చిట్టీలు ఇవ్వటంలో జాప్యం చేయొద్దన్నారు. మార్కెట్‌లో రైతుల కోసం టార్పాలిన్ కవర్లు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు.

## సర్వీస్ నిబంధనలపై అవగాహన

దంతాలపల్లి, ఏప్రిల్ 5: ఉపాధ్యాయులకు సర్వీస్ నిబంధనలు, పాఠశాలల్లో నిర్వహించాల్సిన రిజిస్టర్లు, సెలవు నిబంధనలపై అవగాహన కల్పించారు. దంతాలపల్లి, నర్సింహులపేట మండలాల టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో అధ్యయన తరగతులు నిర్వహించారు. టీపీటీఎఫ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్, టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధానకార్యదర్శి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. రెండు మండలాల అధ్యక్షులు రవీందర్, క్రాంతికుమార్, జిల్లా అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ఐలయ్య, శ్రీశైలం, ఉపేందర్, జనార్ధన్, రవీందర్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 5 : మున్సిపాలిటీలోని పలు కాలనీల్లో తాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలని సీపీఎం పట్టణ అధ్యక్షుడు బానోత్ సీతారాం అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్నాయని, పట్టణ శివారు కాలనీలకు నీరు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అధికారులు స్పందించి పైప్‌లైన్ వేసి పరిష్కరించాలని కోరారు. రావుల రాజు, యాకయ్య, వెంకన్న, అంజయ్య పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

## సీఎంఆర్‌ఎఫ్ మంజూరులో అన్యాయం

**మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 5 : కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల మంజూరులో లబ్ధిదారులకు అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.5లక్షల 91వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష పైబడి బిల్లులకు కేవలం రూ.10వేల నుంచి రూ.20వేలు మాత్రమే మంజూరు చేస్తోందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు లబ్ధిదారులకు న్యాయం జరిగేలా బిల్స్ మంజూరు చేసేదని, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, బోడ శ్రీను, నాగయ్య, సూరయ్య, కిషన్, అర్జున్, జీవన్, రమేశ్, బొమ్మకంటి వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ**

కురవి: మండలంలోని కొత్తూరు(జీ) శివారు బంచరాయి తండా గ్రామంలో ఇటీవల లూనావత్ సేవిరి మృతిచెందగా బాధిత కుటుంబాన్ని శనివారం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. బాధితులతో మాట్లాడి అండగా ఉంటానని భరోసా కల్పించారు. బీఆర్‌ఎస్ నాయకులు శారద, బోడ శ్రీనునాయక్, బాదె నాగయ్య, జీవన్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**
**TO WHOMSOEVER CONCERN**

We regret to inform our valued customers that due to printing error, the "Use By" date on packets of Karani Dhania Powder Standard Grade (100 gm) of Batch No. JSO7240, LOT No. 1711770T has been incorrectly mentioned as "19-02-25" instead of correct date "19-02-26".

Please note that the product remains safe for consumption until 19-02-26, provided it is stored as per recommended conditions.

We apologize for any confusion caused and appreciate your understanding. For any queries please contact our customer care at 9160444351 or email care@karanispices.com

Sd/- **KARANI SPICES,**
Warangal (Telangana)

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-326545

**PLOT FOR SALE**



★ వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.

NT-329891

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

## ఆటో, బైక్ ఢీ.. ఇద్దరికి తీవ్రగాయాలు

కురవి, ఏప్రిల్ 5: ఆటో, బైక్ ఎదురెదురుగా ఢీకొనగా ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని నల్లెల్ల శివారు చెరువుకట్టపై శనివారం జరిగింది. మండలంలోని కందికొండకు చెందిన బొడ్డు ఉపేందర్ తన ఆటోను మిరపతోటలో కూలి పనికి వెళ్లిన కూలీలను తీసుకొచ్చేందుకు నల్లెల మీదుగా గాజతండాకు వెళ్తున్నాడు. గాజాతండా నుంచి బైక్‌పై సీరోలు మండలం కాంపల్లి శివారు సక్రాంనాయక్ తండాకు చెందిన బానోత్ గణేశ్, ఉప్పరగూడెం శివారు హముతండాకు చెందిన గుగులోత్ సందీప్ వస్తున్నారు. రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో గణేశ్ కుడికాలుకు తీవ్రగాయమైంది. సందీప్‌కు తీవ్రగాయాలు కాగా 108 అంబులెన్స్‌లో మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి



నాగేశ్వరరావు (ఫైల్)

కురవి, ఏప్రిల్ 5: మండలంలోని బలపాలకు చెందిన పొన్నం నాగేశ్వరరావు(37) హైదరాబాదులో చికిత్సపొందుతూ శనివారం మృతి చెందాడు. అతడు గత నెల 26వ తేదీన డోర్నకల్ మార్గంలో నడుచుకుంటూ పొలం వద్దకు వెళ్తుండగా డోర్నకల్ నుంచి మహబూబాబాద్‌కు వస్తున్న కారు ఢీకొట్టింది. తీవ్రగాయాలు కావడంతో మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు.

## గుడుంబా కేసుల్లో 9 మంది అరెస్ట్

తొర్రూరు, ఏప్రిల్ 5: తొర్రూరు పరిధిలో ఎక్సైజ్ దాడుల్లో గుడుంబా తయారీ, రవాణా, విక్రయాలు చేస్తున్న తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్లు ఇన్‌చార్జి సీఐ ప్రవీణ్ తెలిపారు. మొత్తం ఏడు కేసులు నమోదు చేసి, వారి వద్ద నుంచి 42 లీటర్ల నాటుసారాయి, 5 మోటర్ సైకిళ్లు, 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఎక్సైజ్ ఎస్సై ఎం.రవళిరెడ్డి, ఎన్.శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్థసారథి హత్య కేసులో మరో నిందితుడి అరెస్ట్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 5 : మండల శివారు భజన తండా వద్ద ఈనెల 2న జరిగిన పార్థసారథి హత్య కేసులో శనివారం మరో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. రూరల్ సీఐ సర్వయ్య తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాచలానికి చెందిన పార్థసారథి తన భార్య స్వప్న ప్రియుడైన వెంకట విద్యాసాగర్‌తో సుపారీ ఇచ్చి ఈనెల 2న భజన తండా వద్ద హత్య చేశాడు. హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, ఈ నెల 3న ఇద్దరు నిందితులైన మృతుడి భార్య స్వప్న, ఆమె ప్రియుడు వెంకట విద్యాసాగర్‌ను అరెస్ట్ చేశారు. ఈ నెల 4న సుపారీ తీసుకున్న వినయ్‌కుమార్, శివశంకర్, వంశీని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హత్యకు ముందు తండాలో రెక్కీ నిర్వహించి హత్యచేసేందుకు సహకరించిన కే.లవరాజును రాజమండ్రి వద్ద శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా

**ఒకరి మృతి, ముగ్గురికి తీవ్రగాయాలు**




ఐత లక్ష్మీ (ఫైల్)

కొత్తగూడ, ఏప్రిల్ 5: ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడడంతో ఒకరు మృతిచెందగా, ముగ్గురికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని చెరువుముందు తండా శివారు అటవీ ప్రాంతంలో శనివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని వేలుబెల్లికి చెందిన ఐత లక్ష్మీ (45) వ్యవసాయ పనుల కోసం తన పొలం వద్దకు ట్రాక్టర్‌లో వెళ్తుండగా చెరువుముందుతండా శివారు బోడగుట్టసమీపంలో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ట్రాక్టర్ పైనున్న డ్రైవర్ తప్పించుకోగా ట్రాలీ బోల్తా పడడంతో ముగ్గురు ట్రాక్టర్‌పై దూకారు. లక్ష్మీ ట్రాక్టర్ ట్రాలీకి చెట్టుకు మధ్య ఇరుక్కోవడంతో అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలికి కుమారుడు ఉన్నాడు.

## అదుపుతప్పి కారు బోల్తా

**ఒకరి పరిస్థితి విషమం.. మరో ఇద్దరికి గాయాలు**



అదుపుతప్పి బోల్తాపడిన కారు

చిన్నగూడూరు, ఏప్రిల్ 5: కారు అదుపుతప్పి బోల్తాపడి అందులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలైన ఘటన మండలంలోని ఉగ్గంపల్లి పంచాయతీ పరిధిలోని దూమ్దుతండా శివారులో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సింహులపేట మండలం ఫకీర తండా శివారు బొడ్డితండాకు చెందిన భుక్యా చరణ్, అజయ్, నితిన్ హైదరాబాద్‌లో ఉంటున్నారు. తండాలో శుక్రవారం బంధువుల వివాహానికి హాజరయ్యారు. సాయంత్రం చిన్నగూడూరులో వ్యక్తిగత పనుల కోసం ముగ్గురు యువకులు వచ్చి రాత్రి తిరిగి వెళ్తుండగా అతివేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొని పల్టీ కొట్టింది. అందులో ప్రయాణిస్తున్న చరణ్, నితిన్‌కు గాయాలు కాగా, అజయ్‌కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిపారు.

## 9న మెగా కంటి వైద్య శిబిరం

చిన్నగూడూరు, ఏప్రిల్ 5: ఈనెల 9న ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఐనాల పరశురాములు తెలిపారు. శంకర కంటి ఆస్పత్రి సహకారంతో అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రగతి సేవా సమితి బాధ్యులు బర్పటి రాధ, సువార్త, అనిల్, కృష్ణమూర్తి, తుల్సానాయక్, శిరీషా, విజయ ఉన్నారు.

# సన్నబియ్యం కొందరికే!

- 20శాతం మందికే అందిన బియ్యం
- ఎండలో క్యూలో ఉన్నా ఫలితంలేదు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



రేషన్ షాపు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

తొర్రూరు, ఏప్రిల్ 5: మండలంలోని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ సరఫరాపై లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి క్యూలో నిలబడినా తగినంత బియ్యం అందక నిరాశకు గురవుతున్నారు. ప్రస్తుతం 20శాతం మంది లబ్ధిదారులకే బియ్యం అందగా, మిగతా వారు ఖాళీ చేతులతో వెనుదిరుగుతున్నారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు 43 రేషన్ షాపులు ఉన్నా, 22,228 మంది కార్డుదారులకు సరిపడా బియ్యం అందుబాటులో లేవు. 4,247 క్వింటాళ్ల 40 కిలోల సన్న బియ్యం సరఫరా కావాల్సి ఉండగా, 1,075 క్వింటాళ్లు మాత్రమే సరఫరా అయ్యాయని అధికారులు తెలిపారు. దీంతో ప్రతి రేషన్ షాపునకు 20 నుంచి 25 క్వింటాళ్లు మాత్రమే చేరినట్లు తెలుస్తోంది. కాగా, తొర్రూరు పట్టణంలో ఆరు రేషన్ షాపులు ఉండగా కొన్ని తెరవకపోవడం, సరఫరాలో తీవ్ర లోపాలు ఉండడంతో శనివారం రేషన్ షాపు–2 వద్ద లబ్ధిదారులు నిరసన వ్యక్తం చేశారు. ఎండలో గంటల తరబడి నిలబడినా, చివరికి ఖాళీ చేతులతో వెనుదిరగడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, సరఫరా చేసిన బియ్యం తక్కువ బరువు ఉందని డీలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి బస్తాలో 2 నుంచి 5 కిలోల బియ్యం తక్కువగా ఉన్నాయని ఆరోపిస్తున్నారు.

# తొర్రూరులో ఒకేరోజు రెండు చోరీలు

**టీచర్ ఇంట్లో తులంన్నర బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి, నగదు, మూగ మహిళ మెడలో బంగారు పుస్తెలతాడు అపహరణ**



మహిళలను బైక్‌పై తీసుకెళ్తున్న దుండగులు (సీసీ ఫుటేజీ)

తొర్రూరు, ఏప్రిల్ 5: తొర్రూరు పట్టణంలో దొంగలు హల్ చల్ చేశారు. ఒకే రోజులో రెండుచోట్ల చోరీలు చేసి పోలీసులకు సవాల్ విసిరారు. ఎస్సై గొల్లమూడి ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన మూల మహేశ్– కరుణ దంపతులు మున్సిపల్ కార్యాలయం పక్కనున్న సందులోని ఓ ఇంట్లో నివసిస్తున్నారు. టీచర్ కరుణకు ఇటీవల జగిత్యాల జిల్లా ధర్మపురికి బదిలీ కావడంతో ఇద్దరూ నెలకు రెండు, మూడుసార్లు వచ్చి వెళ్తున్నారు. ఇదే అదనుగా భావించిన గుర్తుతెలియని దుండగులు శనివారం తెల్లవారుజామున 3గంటల సమయంలో ఇంట్లోని బీరువాను పగులగొట్టి తులన్నర బంగారం, 20తులాల వెండి, రూ.20వేల నగదు అపహరించినట్లు బాధితులు వెల్లడించారు. మహేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

**మూగ మహిళ వద్ద..**

కూలి పని కోసం అడ్డాపై ఉన్న మూగ మహిళను బైక్‌పై తీసుకెళ్లి మెడలోని రెండు తులాల బంగారు పుస్తెల తాడును గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. తొర్రూరుకు చెందిన గూబ కొమురమ్మ, కొమణపల్లి తండాకు చెందిన భూక్యా సునీత తొర్రూరు పట్టణం అన్నారం రోడ్డు అడ్డామీద ఉన్నారు. ఓ వ్యక్తి కూలి పని ఉందంటూ నమ్మించి ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లాడు. వారిని నెల్లికుదురు శివారు నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. నీళ్ల బాటిల్ తెస్తానని చెబుతూ మరోవ్యక్తిని తీసుకొచ్చాడు. కొమురమ్మ మెడలోని రెండు తులాల బంగారు పుస్తెలతాడును అపహరించారు. బాధితురాలికి మాటలు రావని పోలీసులు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గణేశ్ తెలిపారు.

## 8న నిరసన దినాన్ని విజయవంతం చేయాలి

మహబూబాబాద్ రూరల్/ దంతాలపల్లి/ తొర్రూరు, ఏప్రిల్ 5 : నల్లాచట్టాల రద్దుపై ఈ నెల 8న దేశవ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ సంయుక్త కార్యదర్శి పైండ్ల యాకయ్య పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ చట్టాలను సవరణ చేస్తూ గతంలో రద్దు చేసిన నల్లాచట్టాలను మళ్లీ పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌ల పేరుతో తీసుకు వస్తున్న నల్ల చట్టాలు వ్యతిరేకించి ఉద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. వెంకన్న, పెంటయ్య, కృష్ణ, రమేశ్, వీరస్వామి, రాము, బాలక్రిష్ణ పాల్గొన్నారు. ఈనెల 8న అఖిలభారత నిరసన దినం కరపత్రాలను దంతాలపల్లిలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న ఆవిష్కరించారు. కార్యదర్శులు సెగ్గం యాకన్న, చింత నవీన్, రాజేశ్వర్‌రెడ్డి, రామన్న, వెంకన్న పాల్గొన్నారు. తొర్రూరులో శనివారం ఈనెల 8న జరిగే అఖిలభారత నిరసన దినం కరపత్రాలను విడుదల చేశారు. డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముంజంపల్లి వీరన్న, కార్యదర్శి చింత నవీన్, ఐక్య రైతు సంఘం నాయకులు గజ్జి యాకన్న, బంధు రాములు, కే.ఉప్పన్న, చెడిపల్లి రాములు, కొమురయ్య, యాకయ్య పాల్గొన్నారు.

## 15శాతం నిధులు కేటాయించాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 5 : ప్రభుత్వం విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయ, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, గురుకులాలతో సమానంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్స్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యా ప్రవేశపెడితే రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలపడుతుందన్నారు. మురళీకృష్ణ, షేక్ యాకుబ్, వెంకటేశ్వర్లు, నాగమల్లయ్య, వివేక్, మంజుల, హుస్సేన్, రమేశ్ పాల్గొన్నారు.